# అమ్మ కడుపు చల్లగా

ఆలేటి నాగమణి

వర్షం! వర్షం.

కుండపోతగా కురుస్తోంది.

పేదింటి పడుచు ఏడుపులా ఆగకుండా కురుస్తోంది.

ఏమిటే వెధవ ఏడుపు! అని విసుక్కుని కసురుకున్నట్టుగా, గొప్పవారి కోపంలా మనిషిని నిలువునా వణికిస్తూ మధ్యమధ్య ఉరుములు మెరుపులు.

భయంగా వర్షంవంక చూస్తూ, గంప కింద కోడి రెక్కల్లో దాచుకుని వెచ్చగా వుండే కోడిపిల్లలా ఆ గుడిసెలో గుడ్డిదీపపు వెలుగులో పైడమ్మ చుట్టూ కూర్చుని గుడిసె బయటకు చూస్తున్నారు నలుగురు పిల్లలు. ఐదో పిల్లాడు ఆమె ఒళ్ళో చిరుగుల చీర కుచ్చిళ్ళమీద అతుకులు వేసి కుట్టిన దుప్పటి కప్పుకొని అమాయకంగా నిద్రపోతున్నాడు.

పైడమ్మ కళ్ళలో భయం, దిగులు, చిరాకు.

ఈ వర్షం ఎప్పటికి ఆగుతుంది? పట్నంవెళ్ళిన మావ సింహాద్రి ఎప్పుడు వస్తాడో? పొయ్యిలో పిల్లెప్పుడు లేస్తుందో? ఈ కొరగాల్లకు తిండి ఎప్పుడు పెట్టాలో? అన్న భయం?

ఈ వర్షంలో మావ రాకపోతే ఈ పిల్లలతో ఈ రాత్రి ఒంటరిగా ఎలా గడపాలి. ఈ రాత్రెలా గడుస్తుంది అన్న దిగులు.

దిక్కుమాలిన వర్షం. గుడిసెలోకి నీళ్ళు వస్తున్నాయ్ కనీసం పిల్లలు తమ హాయిగా కూర్చోలేకుండా నేలంతా తడిగా... ప్చ్...

నగరానికి ఇరవైమైళ్ళ దూరంలో..

కొత్తగా కాలనీ కడ్తున్నారంట

సింహాద్రి, పైడమ్మ పొట్టతోపాటు ఐదుగురి పిల్లలను చేత్తోపట్టుకుని అక్కడ చేరారు.

అప్పుడప్పుడే కట్టడం మొదలైంది. రోజూ పని దొరుకుతుంది. కాని ఏం కావాలన్నా పట్నం పోవాల్సిందే.

వారం చివర కూలి డబ్బులు తీసుకుని వెచ్చాల కోసం పట్నం వెళ్ళాడు సింహాద్రి. తాటాకులతో కాక డేరాలా వేసుకున్న గుడిసెలో బిక్కుబిక్కుమంటూ పైడమ్మ.

"అవ్వా వడగండ్లు వస్తున్నాయే!" అంటూ పెద్దవాళ్ళిద్దరూ తల్లిని వదలి గుడిసె బయటికి పరుగెత్తారు.

"సలిరోగం వస్తదిరా! సస్తరు మరి రాండ్రిరా" అంటూ అరిచింది పైడమ్మ.

ఆమె అరుపుకు ఒళ్ళోని పసివాడు ఉలిక్కిపడ్డాడు.

ఆమె ఆ పిల్లాడ్ని మరింత దగ్గరగా అదుముకుంటూ బయటకు చూసి పిలిచింది మళ్ళీ.

ఆమె అరుపును కాని పిలుపును కాని ఖాతరు చేయకుండా వళ్ళు దాచని చిరుగుల బట్టలు పూర్తిగా తడిసిపోయినా టపటపమంటూ రాలుతున్న వడగళ్ళను ఏరుకుంటూ తింటూ కేరింతలు కొడ్తూ అల్లరిగా ఒకరి నొకరుతోసుకుంటున్న పిల్లల వంక విస్మయంగా చూస్తూ వుండిపోయింది పైడమ్మ.

ఆకాశం ఒక్కసారి గట్టిగా గర్జించింది. ఎక్కడో పిడుగు పడ్డది. పిల్లలు ఒక్క ఉదుటున పైడమ్మను చేరుకుని వాటేసుకున్నారు.

వర్షం ఉధృతంగా పడుతూనే ఉంది. ఉండి ఉండి గాలి విసురుగా వీస్తూ వర్షపుజల్లు గుడిసెలోకి ఈడ్చికొడుతోంది.

పిల్లలను తీసుకుని గుడిసెలో ఓ మూలకు వెళ్ళి నిలబడ్డది పైడమ్మ.

నెలబాలింతరాలు. తడినేలను తాకుతున్న పాదాలు జివ్వుమంటున్నాయి. చెవుల్లోకి చల్లటిగాలి తలంతా బరువుగా అయిపోతూ ఎలాగో వుంది.

సింహాద్రి పాత చొక్కాలాంటి చింకి పేలికంసుద్ద దాన్ని తలచుట్టుకుంది.

"అవ్వా నాయన వస్తే బాగుండు గదా!" అన్నాడు.

"ఇయ్యాల వద్దయ్యా మబ్బులు గమ్ముతున్నాయ్! వానవస్తే నువ్వు పరేషాన్ నేను పరేషాన్ అని ఎంతగా చెప్పినా ఇన్నాడా? పాపిష్టి వాన"

భర్త రాలేదన్న కోపం పైడమ్మను అలా అనిపించింది కానీ ఆమె ఆందోళన అంతా అతడు రాలేదని.

"ఈ వానల ఎట్లొస్తరు..వానిపోడా?" అమాయకంగా అడిగింది రెండో పిల్ల.

"ఆ నాన్తె మొత్కొత్తుడు. గీడ గీ వానల గీ పిల్లం తోటి నేను ఎట్ల సస్తననుకున్నడో?"

పైడమ్మ కంఠంలో జీర... పిల్లలంతా బిక్కుబిక్కుమంటూ చూడసాగారు.

నీళ్ళు గుడిసెలోకి రాసాగాయి.

విసురుగా వీస్తున్నగాలి వానజల్లును ఈడ్చి ఈడ్చి కొడుతుంటే గుడిసెలోని నీళ్ళు పాదాలు ముంచాయి.

"అవ్వా! నీళ్లొచ్చినయే.. ఇంకా వస్తే మునిగిపోతమే!" అంది భయంగా.

పైడమ్మ కేం చేయాలో తోచలేదు. మెరిసిన మెరుపు వెలుగులో అల్లంత దూరానా ఈ మధ్యే కట్టడం పూర్తయిన చిన్న డాబా ఇల్లు కన్పించింది.

పదిరోజుల క్రితమే ఆ ఇంట్లోకి కాపురానికి కూడా వచ్చేశారు. వాళ్ళ వరండాలో కెళ్తే...

ఒక్క క్షణం ఆలోచించింది.

ఆ ఇంటి ఇల్లాలు కళ్ళలో తనపట్ల అసహ్యం, పిల్లలు, ఆ వైపు వెళ్తే కసురుకొని అదిలించే తీరుగుర్తుకువచ్చి.

ఆయమ్మ రానిస్తదో లేదో! నిలువనీడ నిస్తదో కాదని ఎల్లగొడితే ఈ వానలో ఎటు పోవాలె!

ఆయమ్మ ఇంట్లకొచ్చిన తెల్లారి తానుపని కావాలని ఎల్లింది.

"పసంటిపిల్లగాడు... గడియకోసారి పాలకేడుస్తడు అయినా పచ్చి బాలింతవు. ఇటుకలు మన్ను మోస్తే ఎట్లనే? ఓ నెల ఆగు.. నేనున్న గదా! కావాలంటే పెద్దపోరగాడ్ని పంపు" అని సింహాద్రి అనడంతో కూలి పనికి వెళ్ళకుండా ఆయమ్మ ఇంట్లో చిన్నచిన్న పనులు చేద్దామని అడగడానికి వెళ్తే కసిరికొట్టింది. అప్పుడామె కళ్ళలో ఎంత అసహ్యం ఎంత నిర్దయ...

పైడమ్మ కళ్ళల్లో నీళ్ళు తిరగసాగాయి.

వానలో తడిసిపోయిన పిల్లలు చలికి వణికిపోసాగారు.

"తడిసిన బట్టలిప్పేయండ్రిరా" అంటూ అసహనంగా అరిచింది.

బట్టలమూట విప్పి బట్టలు మార్చుకుంటూ కిసుక్కున నవ్వాడు రెండో అమ్మాయి పెద్దాణ్ణి చూసి.

"ఎందుకు నవ్వుతనే? అవ్వా సూడే ఇది నా చెడ్డి చినిగిందని చూసి నవ్వుతుంది" అంటూ గునుస్తూ రెండు తగలిచ్చాడు పెద్దాడు.

"తడిసిపోయిన చెడ్డి బాగుంది. ఈ చెడ్డంతా చినిగిపోయిందే సూడు..." అన్నాడు.

"పోతే పోనీ చెప్పగుంటది. నోర్మూ... వార్లకుండ్రి మీ అయ్య ఎప్పుడొస్తడో ఏమో?" వాన చూస్తే ఎక్కువైతనే వుంది అంది కసురుతున్నట్లు.

"అమ్మో.. నీళ్ళన్నీ ఇంట్ల కొస్తున్నాయే" అంటూ

పూర్తిగా తడిసిపోయిన శంకరం... వెనక ఎవరో... ఆ చీకట్లోకూడా గుర్తుపట్టారు పైడమ్మ పిల్లలు. సింహాద్రిని చూడగానే నాయినొచ్చిండు అంటూ పిల్లలు అనడంతో మీ ఆవిడ పిల్లలు ఇక్కడే వున్నారులే సింహాద్రి అన్నాడు

మూడోవాడు రెండు కాళ్ళతో తపతప కొట్టసాగాడు.

పైడమ్మ ఏదో నిర్ణయానికి వ చ్చినట్టు లేచినిలబడ్డగి.

"ఆయమ్మ ఏమన్న అననీ... ఇంకా జరసేపైతే ఈ గుడిసె నీళ్ళతోటి నిండిపోయేటట్టుంది. పుణ్యానికి పోరగాళ్ళ పానాలు పోతయి! మా అంటె రెండు తిడ్తది కాదంటే ఎంకేం జేస్తది. జబర్ దస్తీగానైనా ఆడ ఆల్ల అరుగుమీద ఓ మూలకు ఈ రాత్రి గడపాలె" అంటూ చిరిగిన దుప్పటిని తనుపెద్దవాడు చెరో ప్రక్క వెడల్పుగా పట్టుకుని దాని క్రింద తలలు దూర్చి అందరూ ఆ ఇంటివైపు బయలుదేరారు.

వర్షం భోరున కురుస్తోంది.

ఇల్లంతా చీకటి. లాంతరు వెలుగు గుడ్డిగా పరచుకుంది. లైటు వెలుగులో సైతం తడుముకునే అన్నపూర్ణమ్మ. ఆ గుడ్డి వెలుగులో ఎటూ కదలకుండా గదిలో మనవడి ఊయల ప్రక్క కుర్చీలో కూర్చుంది.

వంటపని అయిపోవడంవల్ల, సరళకూడా అక్కడే మంచంమీద కూర్చుంది.

"అబ్బాయెలా వస్తాడో ఏమో, ఈ వర్షంలో అసలే ఆడాళ్ళిద్దరం ఒంటరిగా ఈ ఊరవతల వున్నాం. వాడు ఎక్కడా ఆగిపోవడానికి కూడా వీల్లేకుండా పోయింది."

"నేనప్పుడే అన్నాను. మరో పదిళ్ళు కట్టి ఆ ఇళ్ళలోకి మనుషులు వచ్చాకా వెళ్దాం అని వింటేనా? ఆఫీసులో ఇల్లు కట్టుకోవడానికి తీసుకున్న లోను కటింగ్‌తోపాటు అద్దె ఇంటి అద్దె ఎవరు అదనంగా కడతారూ? పోనీ కొత్త ఇల్లు అద్దెకిద్దామంటే ఊరవతల, ఇప్పుడే ఎవరొస్తారూ? అయినా ఇల్లు కట్టుకుందెందుకు అద్దెకివ్వడానికా? దూరం భారం అంటే అక్కడ ఎవ్వరు కట్టుకోరూ? కాపురాలు పేయరు అంటూ నవ్వువెప్పారు.

"నిజమే! చాలీచాలని జీతంతో అటులోను కటింగ్ ఇటు అద్దె ఇంటి అద్దె కట్టడం కష్టమే కాని పిలిస్తే పలకడానికి మనుషులు వుండరు. పగలంతా పనివాళ్ళు



ఇళ్ళు కడుతూ కనిపిస్తారు తప్ప సాయంత్రం వేళకులంతా ఖాళీగా నిర్మానుష్యంగా వుంటుంది. హైవే కాబట్టే అప్పుడు ఇప్పుడు లారీలు బస్సులు వెళ్తుంటాయ్..."

ముసలమ్మ వాక్ప్రవాహం ఆపుతూ వరండాలో

లరికెడి...

"ఈ రాత్రికి కాడ గీ పంపన ఉంటుమమ్మా?" గుడిసెల నీళ్ళన్ని నిండిపోతున్నాయ్! పిల్లలు చలికి చచ్చిపోతున్రు" అంటూ కిటికీలోనుండి చూసిన సరళతో ప్రాధేయపూర్వకంగా అడిగింది పైడమ్మ.

సరళకు జాలి వేయలేదు. చదివిన చదువు ఆ సంస్కారం నేర్పలేదు. పైడమ్మ పేదరికం పిల్లలు, చిరాకును అసహ్యాన్ని కలిగించాయి.

"ఈ రాత్రంతా లరుగుమీదే వుంటే ఆ పిల్లలు వ రండా అంతా కంపు చేసి పెడతారు. అసలే మురికి మనుషులు ప్చ్..."

"అయ్యగారొస్తే తిడతారు వెళ్ళిపోండి..." అంది.

"బాంచను తల్లి? నీ కాల్మొక్కుత. సంటిపిల్ల తల్లిని పచ్చి బాలింతను. ఇప్పటికే కాళ్ళలోనుండి నరాలు చలికి జివ్వుమంటున్నాయ్? ఇక్కడనే ఈ మూలను కూకుంటం! ఏం గలీజు చేయం! మా ఇంటాయన పట్నం పోయిండు ఇంక రాలే" అంది బ్రతిమాలుతూ.

"పోనీయమ్మా సరళా! పచ్చి బాలింత రాలు వుండనీ" అంది అన్నపూర్ణమ్మ జాలిగా.

సరళ అయిష్టంగానే ఒప్పుకుంది.

విసురుగా అది వర్షపుజల్లు ఈడ్చికొడుతుంటే చలికి గజగజ వణికిపోతుంటే ఓ మూల ముడుచుకుని గంప క్రింది కోడిలా దుప్పటి క్రింద పిల్లలను కూర్చోబెట్టి దగ్గరగా లాక్కొని కూర్చొంది పైడమ్మ.

వర్షం కురుస్తూనే వుంది.

బయట మోటార్ ఆగిన చప్పుడుకు గబుక్కున తలుపు తీసింది సరళ.

పూర్తిగా తడిసిపోయిన శంకరం. వెనకే ఎవరో ఆ చీకట్లో కూడా గుర్తుపట్టారు పైడమ్మ పిల్లలు.

సింహాద్రిని చూడగానే "నాయనొచ్చిండు" అంటూ పిల్లలు అనడంతో.

మీ ఆవిడ పిల్లలు ఒక్కడే వున్నారు సింహాద్రి అంటూ "సరళ వంక చూస్తూ ఇంకో టవల్ తెచ్చి సింహాద్రికి ఇవ్వు సరళా" అన్నాడు.

"వద్దు సార్.. ఏంగాదు" అన్నాడు సింహాద్రి.

సరళ లోపలికి వెళ్ళిందన్న మాటేగాని మళ్ళీ రాలేదు.

శంకరం తను తుడుచుకుని విలువున తడిసిపోయిన సింహాద్రిని చూసి లోపలికి వెళ్ళాడు.

పొడిబట్టలు అందించి వేడివేడి కాఫీ అందించింది సరళ. అత్తగారు కూడా అడగడంతో అవిడకు ఇచ్చి తనకో కప్పు తెచ్చుకుంది.

"వాళ్ళందరికి ఇవ్వు సరళా! పాపం! చలికి ఎలా వణికిపోతున్నారో" అంటూ టవల్ ఇచ్చావా?" అని అడిగాడు.

సరళ జవాబివ్వకుండా లోపలికి వెళ్ళిపోయింది.

కోడలి మనస్తత్వం తెలిసిన అన్నపూర్ణమ్మ సరళనేమీ అన్లేక,

"శంకరం నీ పాత చొక్కా లుంగీ వుంటే వాడికి ఇచ్చేయ్!" అంది.,

"ఎందుకయ్యా మీకు పరేషాని" అంటూనే పొడిబట్టలు అందుకున్నారు.

సరళ టీ చేసి గ్లాసులో పోసి ఇచ్చింది.

ఆబగా ఆశగా తాగేసారు. వాళ్ళవంక అదోలా చూసింది సరళ. ఆ చూపులో ఎంతో తిరస్కారం.

రాత్రి పదిగంటలు కావొస్తుంది. శంకరం సరళ భోజనాలు చేసి పడుకున్నారు. అన్నపూర్ణమ్మ టిఫినేదో చేసి నిద్రపోయారు.

వరండాలోని పేదరికం కడుపులోకి కాళ్ళు ముడుచుకొని ఒదిగి పడుకున్నారు.

శంకరం దయతో ఇచ్చిన చాప వాళ్ళను నేలమీద పడుకోకుండా కాపాడగలిగింది. ఆ సహాయనికే వాళ్ళ మనస్సులు కృతజ్ఞతతో నిండిపోయాయి.

"అయ్యగారు.. దేవుడయ్యా!" అంది పైడమ్మ. చలిగాలికి నిద్ర రావడంలేదు ఇద్దరికి. పిల్లలు మాత్రం నిద్రపోయారు.

"అవునే వానల మచ్చేటున్నావో నవి నాకు ఫికరు బస్సు ఇకరాదు ఆగరాదు. ఇంతెల్లెమో అయ్య బండిమీద వస్తవస్త నన్ను జూసి బండాపి ఎక్కిచ్చుకుని తీస్కొని వచ్చిండు."

"ఏందో... గీ వానకు సైస్ లేనట్టు పడ్తనే వుంది. గుడిసె నిండా నీళ్ళే... పొద్దుగాలకన్నా తక్కువైతే మనింటికి పోవచ్చు.." అంది కదులుతూ పసివాడిని గుండెలకు హత్తుకుంటూ..

కడుపునిండా పాలు తాగి నిద్రపోతున్నాడు పసివాడు.

"ఇక నిద్రపో.. మనం గిట్ల మాట్లాడుకుంటూ గూర్చుంటే సప్పుడుకు అయ్యగారికి మేల్కొస్తదేమో" అన్నాడు సింహాద్రి. పైడమ్మ మాట్లాడలేదు.

సంటిపిల్లగాని ఏడుపు వినిపిస్తలేదు అంది పైడమ్మ హటాత్తుగా .

రానురాను ఇంట్లోనుండి పంటిబాబు ఏడుపు ఎక్కువ కాసాగింది. శంకరం సరళతో పాటు అన్నపూర్ణమ్మ లేచి కూర్చుంది.

పిల్లవాడు ఎవరి చేతుల్లో ఉండడంలేదు ఒకటే ఏడుపు. తప్పుచేసిన దానిలా సరళ దిగులుగా వుంది.

"పాలు కలిపి పట్టమ్మాయ్?" అంది అన్నపూర్ణమ్మ.

"పొండబ్బా తెమ్మని మీ అబ్బాయితో ఉదయం చెప్పానండి. తేలేదు.. ఈ వర్షంలో..."

"ఏం వర్షం? అంతా అయిపోయేదాక చెప్పకూడదనుకున్నావా? అక్కడికి వర్షంలో ఎంతగాను తిరిగాను స్టాకు లేదంటే నేనేం చేయను?"

"అసలు.. రెండు మూడు రోజుల ముందుగా చెప్పాలన్న జ్ఞానం వుండొద్దా"

పిల్లాడి ఏడుపు వింటూ శంకరం విసుగ్గా కసురుకున్నారు.

"అమ్మాయ్ కాసిని నీళ్ళు వెచ్చచేసి పంచదార కలిపి తీసుకురా?" అంది అన్నపూర్ణమ్మ.

మరో పావుగంట గడిచింది. కొంచెం ఏడుపు తగ్గినట్టే తగ్గింది కాని... బాబు అసలు ఆ నీళ్ళు రెండు మూడు గుక్కలు తాగి తాగడం మానేసి, మళ్ళీ ఏడ్వడం మొదలు పెట్టాడు.

రెండేసి నిమిషాలకోసారి చేతులు మారుతూ ముగ్గురి మధ్య బొంగరంగా తిరుగుతున్న బాబు ఎవరి దగ్గర వుండడంలేదు. ఓ క్షణం ఏడుపు ఆపిన మరో క్షణానికి ఏడుస్తున్నాడు.

కడుపులో నెప్పిగా వుందేమో అంది సరళ.

"ఆకలినెప్పి... అంతే" అన్నాడు శంకరం కోపంగా.

"డబ్బా పాలనువమ్ముకుంటే ఇలాగే వుంటుంది" అంది అన్నపూర్ణమ్మ తప్పంతా సరళ దన్నట్టు.

గుండెలవిసిపోయేలా ఏడుస్తున్న పసివాడి ఏడుపు చూసి బాధపడే సరళ అత్తగారి మాటలకు కోపం తెచ్చుకోలేదు.




కుక్క

"కుక్కని గొలుసుతో కట్టి తీసుకొని వెడ్తున్నాడో వ్యక్తి. ఎదురుగా వచ్చిన ఓ తాగుబోతు", ఏమిటీ! గాడిదని తీసుకొని వెడ్తున్నావ్?" అని అడిగాడు.

"ఇది గాడిదకాదు! కుక్క?" బదులిచ్చాడావ్యక్తి.

"ఆ సంగతి నాకు తెల్సులేవోయ్ ఇప్పుడు నేను మాట్లాడింది ఆ కుక్కతోనే కద!" అంటూ తాగుబోతు తన తెలివిని ప్రదర్శించాడు.

—జోకర్ (హైదరాబాద్)





## రెండోచూపు

సీత రామారావుని రెండో చూపులో ప్రేమించింది!"

"అదేం?"

"మొదటి చూపులో అతడు కోటీశ్వరుడని తెలియలేదట"

—జోకర్ (హైదరాబాద్)

"ఎప్పుడు తెల్లారుతుంది. పాలడబ్బా ఎప్పుడొస్తుంది. వీడెప్పుడు తాగుతాడు?" అంది అన్నపూర్ణమ్మ.

"కాసిని పాలు వుంటే మీ అబ్బాయే వాళ్ళందరికి టీ చేసి ఇవ్వమన్నాడు" అంది ఇంట్లో కూడా పాలు లేవన్నట్టు తప్పంతా శంకరం దన్నట్టు.

తలుపులు దబదబ బాదడంతో శంకరం తలుపు తీశాడు.

"ఏందయ్యా? బాబు గట్ల ఏడుస్తున్నాడు?" సింహాద్రి అడిగాడు. ఏం చెప్పాలో తోచలేదు శంకరానికి.

"తబియత్ మంచిగ లేదా?" అన్నాడు తిరిగి.

"పాలకోసం" అన్నాడు.

"అమ్మగారున్నారు గదయ్య పాలకోసం ఎందుకేడుస్తడు. కడుపునొప్పి వస్తుందో ఏమో...

"నేను సూడనా అయ్యా" అంది పైడమ్మ ముందుకువస్తూ.

"ముతకచీర.. ముతక వాసన.. నల్లగా పోత పోసిన విగ్రహంలా వుంది పైడమ్మ."

"వద్దు.... వాడింకా ఏడుస్తడు..." అంది సరళ మొహం తిప్పుకుంటూ.

"కొంచెం అముదం వుంటే పొట్టమీద రాసి తమలపాకు కాపితే పోతదమ్మా?" అంది.

"వాడికి కపుడునొప్పికాదే ... ఆకలి.." అంది అన్నపూర్ణమ్మ.

ఆకలి.. మరి.. అమ్మగారు...

"డబ్బాపాలు కదూ! అయిపోయింది డబ్బా..." హీనంగా ఉంది సరళ గొంతు.

"గీయింత దానికి ఎందుకమ్మా గంత బాధ పడ్తరు. ఇటియ్యుండి! బాబుకు పాలు సేపిస్త కడుపునిండా తాగి పండుకుంటడు" అంది.

"ఊ.. ఉహూ... వద్దు... కాసేపు ఏడ్చి వాడే ఊరుకుంటడు" అంది సరళ.

"సరళా! నీకు మతిగాని పోలేదు కదా! పాలకోసం ఏడ్చిఏడ్చి వాడి గుండె పగిలిపోతుంది. కనగలిగావే కాని తల్లిగా వాడికి నీ పాలు ఇచ్చే అదృష్టం నీకు ఎట్లాగు లేదు. కాని వాడి ప్రాణాన్ని కాపాడుకునే హక్కు వాడికుంది. వాణ్ణి ఆమెకివ్వు. కాసేపువుంటే వాడు ఊరుకోడు. శాశ్వతంగా నిద్రపోతాడు" అన్నాడు.

సరళ అంతర్యం అర్థంచేసుకుంది పైడమ్మ.

"అమ్మా నేను నల్లగుంటె ఏందితల్లి? నా సీరె మాసిపోతే ఏందమ్మా నా పాలు తెల్లగనే వుంటయ్. నీ కొడుకుకు నువ్వు పాలియ్యగలిగితే ఆ పాలు ఎట్లుండెటాయో నా పాలు గట్లనే వుంటయ్."

మగిసి మగిసి వేరుగుంటరు. రంగులు వేరుగుంటయ్!, కులాలు వేరుగుంటయ్. కాని దేవుడిచ్చిన మనిషి రక్తం ఎర్రగనే వుంటది. అందరి ఎర్రటిరక్తమే నీ పాలైనా, నా పాలైనా తెల్లగనే వుంటయమ్మా!

"నా పాలు నా ఒలే నల్లగుంటయ్! నా పాలు తాగి నీ కొడుకు నల్లగ గాడు కాని సల్లగుంటడులే తల్లి. పంటోడి పాలగుండెలు అవిసి పోకముందే తే.. అంటూ" సరళ చేతిలోని బాబును అందుకుంది.

ఒక్క క్షణం... రెండు క్షణాలు.. . ఆమె మెడలోని పూసలదండను పట్టుకుని లాగుతూ అమ్మ కడుపు చల్లగా..

ఆబగా... ఆశగా పాలు తాగుతున్న బాబు తృప్తిగా బాబు తల నిమురుతున్న పైడమ్మ చేయి చల్లగా... తల్లిగా...

*

